## 'ఆంధ్రభూమి సచిత్రవార పత్రిక' - విజయ్ పబ్లిక్ స్కూల్ బాల బాలికల కార్టూన్ పోటీ ఫలితాలు:





విజయ్ పబ్లిక్ స్కూల్ తరపున ఆంధ్ర భూమి ఏర్పాటుచేసిన హైస్కూల్‌స్థాయి 'పిల్లల కార్టూన్ పోటీ' ఫలితాలు ప్రకటిస్తున్నాము.

ఈ పోటీలో 3వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 600పైనే కార్టూన్‌లు పోటీకి వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుంచే కాకుండా హర్యానాలాంటి ప్రాంతాల నుంచి కూడా పిల్లలు పోటీలో పాల్గొనడం విశేషం. మేము ఆశించిన దానికంటే ఎక్కువ రెస్పాన్సే వచ్చింది.

పిల్లల్ని ఎంకరేజ్ చెయ్యాలేగానీ మామూలు కార్టూనిస్టులకు కూడా అందని ప్రయోగాలు చెయ్యగలరని ఈ కార్టూన్‌పోటీ ఋజువు చేసింది. కార్టూన్ వెయ్యడానికి కావలసిన కాగితం, అందుబాటులో ఇండియన్ ఇంక్‌పెన్ (లేదా స్కెచ్‌పెన్) లేకపోవడం అది పిల్లల తప్పు కానేకాదు. పోటీలో అసంఖ్యాకంగా పాల్గొన్న పిల్లలను దృష్టిలో ఉంచుకొని మరోసారి ఈ పోటీ నిర్వహించాలనికూడా అనుకుంటున్నాము.

ఈ పోటీకి అయిడియల్ ఎజుకేషన్ సొసైటీ సభ్యులు (నిజామాబాద్) శ్రీమతులు తారా చౌదరి, కె. విజయలక్ష్మి, ఎన్. విజయ, ఎ. సుకేశిని, అమృతలత న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. వారికి మా కృతజ్ఞతలు.

పోటీలో మొదటి బహుమతి ఎ. సుఖేంద్ర బాలకృష్ణ (వేల్పూరు), రెండవ బహుమతి కె.వి.కె.సతీష్ (పరిగి), మూడవ బహుమతి యు. జయకృష్ణ (కళ్యాణిఖని) పొందారు. మరో పది మందికి కన్సోలేషన్ బహుమతులు లభించాయి.

**- ఎడిటర్.**

ఫోటోలు: మధు ఫోటోస్టూడియో, బాలానగర్.




మొదటి బహుమతి: ఎ. సుఖేంద్ర బాలకృష్ణ (వేల్పూర్)




రెండవ బహుమతి: కె.వి.కె. సతీష్ (పరిగి)




మూడవ బహుమతి: యు. జయకృష్ణ (కళ్యాణిఖని)

ఆంధ్రభూమి
సచిత్ర వార పత్రిక

తేదీ: 13-12-1990

8/90

VIEWS OF ALUMNI

### ABOUT MY SCHOOL

I feel proud for having completed my total school education in a reputed institution under the guidance of efficient staff and management of Vijay High School. I recall my sweet memories of cultural events and just won't forget them in my life.

I wish the institution should celebrate many functions like Golden Jubliee , Diamond Jubliee and so on....



**P. Vinay Reddy,**
**B.Tech.**
**S/o Sri P. Surender Reddy**
**Batch : 1993-94,**
**Adm.No.324**
**Occupation :**
Asst. Professor



## XI TALENT SHOW (25-01-1991)

Venue: *VHS, Nizamabad*



| | | |
|---|---|---|
| Chief Guest | : | **Sri S. SANTOSH REDDY,** *(Hon'ble Minister for Roads & Building)* |
| Presided by | : | **Sri V. RADHA KRISHNAIAH,** *(D.E.O, Nizamabad)* |
| Guest of Honour | : | **Sri Y. RAGHAVULU,** *(Programme Executive, AIR-Nzb.)* |



*Chief Guest : Sri S. Santosh Reddy, (Hon'ble Minister for Roads & Building), President of the function Sri V. Radha Krishnaiah, (D.E.O, Nizamabad) & Guest of Honour: Sri Y. Raghavulu, (Programme Executive, AIR-Nzb.)*



నేను నడువగలుగుతున్నానోచ్ !



*V. Prabha Devi, Correspondent receiving a memento from: Sri V. Radha Krishnaiah, (D.E.O, Nizamabad)*



*Chief Guest : Sri S. Santosh Reddy, (Hon'ble Minister for Roads & Building), presenting memento to Smt. T. Vasantha, Principal*



*P. Sujatha, Vice-principal receiving a memento from: Sri V. Radha Krishnaiah, (D.E.O, Nizamabad)*

### కోచ్ మహమ్మద్ అన్వర్ కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో : జాతీయ స్థాయికెదిగిన ప్రసన్న రాణి:

(పొద్దు విలేకరి): ఆర్మూర్, జనవరి 31, ప్రసన్న రాణి నిజామాబాద్‌లోని విజయ్ పబ్లిక్ స్కూల్లో పదవ తరగతి చదువుతోంది. గత డిసెంబర్ నెల 7,8,9,10 తేదీలలో ప్రకాశం జిల్లాలో జరిగిన గ్రామీణ అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి అంతర్‌జిల్లా చాంపియన్ షిప్‌లో జిల్లా తరపున పాల్గొని వంద మీటర్ల పరుగుపందెంలో బంగారు పతకం సాధించి రికార్డు సృష్టించింది. వంద మీటర్ల పరుగుపందెంలోనే గాక లాంగ్‌జంప్‌లో పాల్గొని మూడవ స్థానం పొంది కంచు పతకం హస్తగతం చేసుకుంది.

ఈ నెల 4,5,6,7 తేదీలలో మధ్యప్రదేశ్ లోని భోపాల్‌లో జరిగిన జాతీయస్థాయి గ్రామీణ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొన్న ప్రసన్నరాణి నాలుగు వందల మీటర్ల రిలేలో రెండవ స్థానం పొంది వెండి పతకం గెలుచుకుంది. అలాగే వంద మీటర్ల పరుగుపందెంలో నాలుగో స్థానం పొందింది. జాతీయస్థాయి గ్రామీణ అథ్లెటిక్స్ పోటీలయందు జిల్లా తరపున పాల్గొని పతకాలు సాధించి జిల్లాకే గర్వకారణ మైంది. కొన్ని సంవత్సరాలు జిల్లా తరపున బాలికలెవరూ జాతీయస్థాయి పోటీలో పాల్గొనలేదు.

ప్రసన్నరాణి తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ మహ్మద్ అన్వర్ కృషి ఆమెను జాతీయస్థాయి పోటీలలో పాల్గొనేందుకు దోహదం చేశాయి.

**పొద్దు**

**తేదీ: 1-2-1991**

1/91

### ఉత్తమ జర్నలిస్టుకు అవార్డు ప్రకటించిన విజయ్ పబ్లిక్ స్కూల్

### కరస్పాండెంట్: అమృతలతతో ఇంటర్వ్యూ.....

**★ జర్నలిస్టులకి అవార్డ్ ప్రకటించడంలో మీ ఉద్దేశ్యం ఏమిటి ?**

ఉపాధ్యాయులు విద్యార్థుల్ని ఎలా ఎజుకేట్ చేస్తున్నారో జర్నలిస్టులు నేటి సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై విశ్లేషిస్తూ.... తమ ఆర్టికల్స్ ద్వారా పాఠకులను, సొసైటీని ఎజుకేట్ చేస్తున్నారు. కాబట్టి జర్నలిస్టులను కూడా ఉపాధ్యాయులుగా భావించి మా ఐడియల్ ఎజుకేషన్ సొసైటీ తరపున ఈ అవార్డు ప్రకటించడం జరిగింది.

**★ నేటి జర్నలిజం మీద మీ అభిప్రాయం?**

ఒకప్పుడు పేపర్లో వచ్చేవార్తలన్నీ వాస్తవాలే అనుకునే విధంగా పేపర్లుండేవి! జర్నలిస్టులు అలా శ్రమించేవాళ్ళు ! సేన్సేషనల్ న్యూస్ పేర - ఏదో ఒకటి రాసే కొంతమంది జర్నలిస్టుల మూలంగా ఇప్పుడొస్తోన్న వార్తల పట్ల చాలామంది సందేహం వ్యక్తం చేయడం జరుగుతోంది.

ఇప్పటి జర్నలిస్ట్‌లు ముందుగా జర్నలిజం చదివి జర్నలిజంలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పాలని నా కోరిక.

**★ నేటి విద్యకీ, జర్నలిజానికీ ఎలాంటి సంబంధం వుండాలని మీరు భావిస్తారు?**

పత్రికలలో విద్యార్థుల్ని ఎజుకేట్ చేసే ఆర్టికల్స్ విరివిగా రావాలనీ - విద్యార్థులు ఆయా అంశాలని సేకరించి, ఆకళింపు చేసుకోనేలా ఉపాధ్యాయులు దోహద పడాలనీ !

**జలపాతం**

**తేదీ : 4-2-1991**

2/91

## About the promoter....

She is able to establish an excellent rapport with her students, staff and members of management.



\- V. PRABHA DEVI, M.A.,M.Ed.

